సమస్యలపై... గళం విప్పుతారా..?

- ఉమ్మడి జిల్లాను వెంటాడుతున్న సమస్యలు
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. గత ప్రభుత్వంలో సభ్యులు సక్రమంగా హాజరయ్యే పరస్థితి లేదు. జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. ఇప్పడైనా సభ్యులు హాజరై ప్రజా సమస్యలపై గళం విప్పుతారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/అగ్రికల్చర్

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులు ఇలా ప్రతి ఒక్క ప్రజాప్రతినిధులు పాల్గొని చర్చించాల్సిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎరబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాల్లో సభ్యులు అందరూ అధికార పార్టీ వారు ఉండటం ప్రతిపక్షం లేకపోవడం వల్ల తూతూ మంత్రాంగానే సర్వ సభ్య సమావేశాలు జరిగేవి. పూర్తి స్థాయిలో ఎప్పుడు కూడా ప్రజాప్రతినిధులు హాజరుకాని పరిస్థితి ఉండేది. ఉమ్మడి జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల ప్రస్థావనకు వేదికగా ఉండే సమావేశానికి కనీసం బాధ్యత లేకుండా హాజరు కాకుండా ప్రజాప్రతినిధులు వ్యవహరించేవారు. అలాంటి ఈ సమావేశానికి ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరు అవుతారా? ప్రజా సమస్యలపై గళం విప్పుతారా ? వాటి పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటారా? అనే సందేహాలు జిల్లా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ప్రస్తుతం 52 మంది వైసిపి జడ్పిటిసిలు, 12 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇద్దరు వైసిపి ఎమ్మెల్యేలు, ఇద్దరు టిడిపి ఎంపీలు, ఉమ్మడి జిల్లాలో 3 మంత్రులు ఉన్నారు. వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, నీటిపారుదలశాఖ, విద్యుత్ శాఖపై చర్చించనున్నారు. ఉమ్మడి జిల్లా అన్ని శాఖల అధికారులు హాజరు కానున్నారు. వాస్తవంగా ప్రజా సమస్యలపై చర్చించి చర్యలు తీసుకుంటే జిల్లా అభివృద్ధికి దోహదపడుతుంది. రాజకీయం కోసం వ్యక్తిగత సమస్యలపై చర్చిస్తే ప్రజా సమస్యలు గాలికి వదిలేసినట్టే అవుతుంది.

తప్పని వలస వెతలు

ఏళ్ల గడుస్తున్నా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలస వెతలు తప్పడం లేదు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపోతున్నారు. కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, హోళగుంద, ఆలూరు, కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ, బెంగళూరు, గుంటూరు, ముంబైలకు తరలివెళ్లారు. కోసిగి మండలంలో అత్యధికంగా 6వేల కుటుంబాలు వలస బాట పట్టాయి. ఉపాధి పనుల్లో సరైన కూలి దక్కకపోవడంతోనే వలస వెళ్తున్నట్లు వలసదారులు చెబుతున్నారు.

ఉత్తిపోతలుగానే ఎత్తిపోతలు

కరవుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధిలో అమృతాపురం, జె.హొసళ్లి, సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. 2008లో మంత్రి మారెప్ప హయాంలో వీటిని చేపట్టారు. నిర్వహణలో లోపాలు అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి.

సమస్యలకు నిలయంగా జిల్లా కేంద్రం

కర్నూలు జిల్లా కేంద్రం పలు సమస్యలకు నిలయంగా మారింది. శివారు కాలనీలకు తాగునీటి సమస్య పట్టిపీడిస్తోంది. కల్లూరుతో పాటు నూతనంగా నగర పాలక సంస్థ పరిధిలోకి వచ్చి చేరిన గ్రామాలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా రెండు, మూడు రోజులకు ఒక సారి నీటిని వదులుతున్నారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. వర్షాలు వస్తే మురుగు నీరు నేలపై పారుతున్నాయి.

సాగు, తాగు నీటికి తిప్పలే

ఆలూరు నియోజకవర్గంలో తాగు నీటి కోసం ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి నుండి ఎత్తిపోతల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందుతుంది. వర్షాకాలంలో వారానికి ఒకసారి, వేసవిలో 15 రోజుల నుండి 20 రోజులకు నీరు అందిస్తారు. నీటి సమస్య పరిష్కారానికి వామపక్షాల పోరాటంతో చిప్పగిరి మండలంలో 2008లో నగరడోన రిజర్వాయర్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి వదిలేశారు.

సాగని జొలదరాసి, తెలుగు గంగ లైనింగ్ పనులు

కోవెలకుంట్ల మండలం జొలదరాసి పైలెట్ ప్రాజెక్టుకు 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేసినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. భూసేకరణ కూడా జరగలేదు. ఆళ్లగడ్డ, శిరివెళ్ల, చాగలమర్రి, రుద్రవరం మండలాల్లో తెలుగు గంగ లైనింగ్ పనులు ముందుకు సాగడం లేదు. ప్రతిసారీ పాలకులు చెబుతున్న హామీలు మాటలకే పరిమితం అవుతున్నాయి. ఆళ్లగడ్డ మండలం ఈ.జంబులదిన్నె సమీపంలోని వక్కిలేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.5.60 కోట్లు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఆ గ్రామం నుంచి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైవేకు రావాలంటే 8 కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి వస్తోంది.

బిల్లుల భారం..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 12 లక్షల వరకూ గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానివే. రెక్కాడితేకాని డొక్కాడని కుటుంబాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ బిల్లుల పేరుతో ప్రభుత్వాలు జనాన్ని పీక్కు తింటున్నాయి. వాడుకున్న కరెంటుకు కాకుండా ఫిక్స్‌డ్ చార్జీ, కస్టమర్ చార్జీ, ఇడి, సర్‌చార్జీ, ఇడి ఐఎన్‌టి, ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఎ2 చార్జీల పేరుతో బాదుతోంది. వాడుకున్న కరెంటుకు, వస్తున్న బిల్లుకు సంబంధం లేకుండా పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. శీతాకాలంలో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఇంత పెద్ద మొత్తంలో బిల్లు వస్తే వేసవిలో పరిస్థితి ఏమిటనే భయం అందరినీ వెంటాడుతోంది. చిరు వ్యాపారులు సైతం కరెంటు బిల్లులు చూసి గుండెలు బాదుకుంటున్నారు. ఆ భారం సైతం జనాలపై పడనుంది. విద్యుత్ భారాల విషయంలో ప్రభుత్వం తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలపై అప్పటి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన టిడిపి, బిజెపి, జనసేన, ఇప్పుడు కూటమి కింద అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దారుణంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయనే చర్చ జనాల్లో సాగుతోంది. సామాన్య ప్రజానీకం ఆదాయాల్లో మాత్రం పెరుగుదల ఉండడం లేదు. మరోపక్క విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్య ప్రజానీకం విలవిల్లాడుతోంది. పెను భారాలు మోపుతూ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై జనాగ్రహం పెల్లుబికుతోంది. వైసిపి ఓటమికి ప్రధాన కారణం తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచడమే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అదనపు చార్జీల పేరుతో రెండుసార్లు విద్యుత్ చార్జీల మోత మోగించింది. కూటమి ప్రభుత్వంపై జనాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

మళ్లీ బ్రేక్..

రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 8 నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా పలు కారణాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియను మళ్లీ వాయిదా వేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లావ్యాప్తంగా 533 సాగునీటి సంఘాలు ఉన్నాయి. వాటిలో కర్నూలు జిల్లాలో 284 సాగునీటి సంఘాలు, నంద్యాల జిల్లాలో 249 సాగునీటి సంఘాలు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో కెసి కెనాల్ కింద 2,65,624 ఎకరాల ఆయకట్టు ఉండగా 86 సాగునీటి సంఘాలు ఉన్నాయి. తుంగభద్ర ఎల్ఎల్‌సి కింద 1,51,134 ఎకరాల ఆయకట్టు ఉండగా 58 సాగునీటి సంఘాలు, గాజులదిన్నె ప్రాజెక్టు కింద 25,435 ఎకరాల ఆయకట్టు ఉండగా 12 సాగు నీటి సంఘాలు, రాంపురం ఛానల్ కింద 1,378 ఎకరాల ఆయకట్టు ఉండగా ఒక సాగునీటి సంఘం ఉన్నాయి. కర్నూలు మైనర్ ఇరిగేషన్ కింద 21,623 ఎకరాల ఆయకట్టు ఉండగా 47 సాగునీటి సంఘాలు, నంద్యాల మైనర్ ఇరిగేషన్ కింద 29,756 ఎకరాల ఆయకట్టు ఉండగా 08 సాగునీటి సంఘాలు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో తెలుగు గంగ ప్రాజెక్టు కింద 18 మండలాల్లో స్థిరీకరించిన 1,31,079 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు, కెసి కెనాల్ కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,592 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగ దారుల సంఘాలు, ఎస్సార్ బీసీ కింద 9 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,925 ఎకరాలకు సంబంధించి 50 సాగునీటి వినియోగ దారుల సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 43,200 ఎకరాలకు సంబంధించి 105 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయి. వాటికి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. త్వరలో మళ్లీ కొత్త షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

అవీ..ఇవీ..అన్నీ..

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఘనంగా జరిగాయి.

విద్యారంగ బలోపేతానికి కృషి

- మంత్రి టిజి.భరత్
- జిల్లావ్యాప్తంగా మెగా పేరెంట్స్, టీచర్స్ డే
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు

మెగా పేరెంట్స్, టీచర్స్ డే సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి భరత్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి టిజి.భరత్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి టిజి.భరత్, కలెక్టర్ పి.రంజిత్ బాష, డిఇఒ ఎస్ శామ్యూల్‌పాల్, ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ప్రోగ్రెస్ రిపోర్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. నగరంలోని ఎ.క్యాంపు ఇందిరాగాంధీ మెమోరియల్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లల గురించి ఏదైనా సమస్య ఉంటే ఉపాధ్యాయుల తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రోగ్రెస్‌రిపోర్ట్, ఆరోగ్యం గురించి కూడా పాఠశాలలోని ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. మంచి విలువలతో ఎలా ఎదగాలోతెలుపుతారన్నారు. మంత్రి టిజి భరత్.. విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు, వారి సూచనలు తెలుసుకున్నారు. కొంతమంది తల్లిదండ్రులు హాస్టల్లో వసతులు సరిగా లేవని, స్వచ్ఛమైన తాగునీరు అందించడం లేదని, పరిసరాలు శుభ్రంగా లేవని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నిటిని ఒక నెలలోపల పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం ఆర్‌బిఐలో ఉద్యోగం చేస్తున్న అఖిలశ్రీ అనే విద్యార్థినిని మంత్రి భరత్ అభినందించారు. బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్,వాల్ పోస్టర్లను మంత్రి టీజీ భరత్ ఆవిష్కరించారు. పాఠశాలలో వర్చువల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. డిప్యూటీ డిఇఒ హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, కార్పొరేటర్ పద్మలత పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి : కలెక్టర్

విద్యార్థి దశనుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు. నగరంలోని స్థానిక డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాలలో మెగా పేరెంట్స్‌డే సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, డిఇఒ ఎస్ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో విద్యార్థులకు వర్చువల్ ద్వారా తరగతులను కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి జిల్లా కలెక్టర్ గణితం సబ్జెక్టుకు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేసి వారి నుండి సమాధానాన్ని రాబట్టారు. పాఠశాల హెచ్‌ఎం ఎల్.విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు బోర్డుపై ప్రశ్నలు రాసి వివరాలడుగుతున్న కలెక్టర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విసి డివిఆర్ సాయిగోపాల్

ఫిబ్రవరి 8న క్లస్టర్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

-హాజరుకానున్న గవర్నర్, విద్యాశాఖ మంత్రి -వర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్

ప్రజాశక్తి- కర్నూల్ కలెక్టరేట్

ఫిబ్రవరి8న క్లస్టర్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవం నిర్వహిస్తున్నామని వర్సిటీ వైస్ ఛాన్సలర్ డివిఆర్ సాయిగోపాల్ పేర్కొన్నారు. శనివారం క్లస్టర్ యూనివర్సిటీ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లస్టర్ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది 2023 నాటికి పూర్తి చేసిన డిగ్రీ విద్యార్థులకు, పిజి స్థాయిలో 2021, 2022 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందజేయనున్నామన్నారు. యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు 2025 జనవరిలోగా ఈ స్నాతకోత్సవానికి సంబంధించి దరఖాస్తు చేసుకోవలన్నారు. దరఖాస్తులు డిసెంబర్ 8 నుంచి క్లస్టర్ విశ్వవిద్యాలయం వెబ్‌సైట్లో లభ్యం అవుతాయని, విద్యార్థులు జనవరి 8వ తారీఖు లోపల తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డ్స్ గోల్డ్ మెడల్,నగదు పారితోషకం వంటివి ప్రోత్సాహకాలుగా అందజేయడానికి దాతలు విద్యావేత్తలు పూర్వ విద్యార్థులు, వివిధ సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ స్నాతకోత్సవాన్ని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉపకులపతి కోరారు. మొదటి స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ నామినేట్ చేసిన వారికి గౌరవ డాక్టరేట్ కూడా అందజేస్తామన్నారు. ఈ స్నాతకోసవానికి వర్సిటీ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ , విద్యాశాఖ మంత్రి హాజరు అవుతారని పేర్కొన్నారు. త్వరలోనే వర్సిటీకి సంబంధించిన భవనాలను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, ఒఎస్‌డి డాక్టర్ ఎస్ఎం.బాష, పిఆర్ఒ డాక్టర్ పార్వతి దేవి, ఎపిఆర్ఒ డాక్టర్ వింధ్యవాసినిదేవి పాల్గొన్నారు.

ఆర్‌యులో పచ్చదనం పరిశుభ్రత

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వర్సిటీ లోని క్రీడా మైదానాన్ని వారు శుభ్రం చేశారు. వర్సిటీ ప్రాంగణంలో పరిశుభ్రత వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, వెంకటరత్నం, విజయుడు, నాగచంద్రుడు, ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ ఉద్యోగిని పరామర్శించిన విసి

వర్సిటీలోని పురుషుల విభాగం హాస్టల్లో స్టీవార్డ్‌గా పనిచేస్తున్న నవీన్ రోడ్డు ప్రమాదానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్ నవీన్‌ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ను కోరారు.

చదువే పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప ఆస్తి చదివేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ అన్నారు. శనివారం కర్నూలు మండలం, మామిదాలపాడు లోని ఎంపిపి పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా టీచర్స్, పేరెంట్స్ సమావేశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజయకుమార్ మాట్లాడుతూ... పిల్లలు పెద్దవారై ప్రయోజకులైతే జీవితాలు బాగుపడతాయని, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ చిన్నారుల పై దృష్టి పెట్టి పాఠశాలకు పంపించాలని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయని అన్నారు. పిల్లలను పనికి పంపకుండా బడికి పంపిస్తామని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపిపి స్కూల్ సిఆర్‌ఎంటి ఎ. ప్రియదర్శిని, రిటైర్డ్ ఉపాధ్యాయులు మోజేష్, స్కూల్ చైర్మన్ మాధవి, క్లస్టర్ ఇంచార్జ్ రామేశ్వర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ సుజాత, మహిళా పోలీస్ రాధిక, ఎఎన్‌ఎం సీతా పిల్లలు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

మామిదాల పాడులో ప్రతిజ్ఞ చేస్తున్న టీచర్లు, పేరెంట్లు

వేడుకగా మెగా పేరెంట్స్ దినోత్సవం

సి బెళగల్ : సి బెళగల్ మండలంలోని ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులకు పూలమాలలతో స్వాగతం పలికి అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌లకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అతిథులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిజజీవితంలో స్థిర పడాలంటే చదువు కీలకమని ఆయా ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఇదే గురుకుల, మోడల్ స్కూల్, సిబెళగల్, సంఘాల, కంభదహాల్, కొత్తకోట, పోలకల్ బురాన్‌దొడ్డి హైస్కూళ్లలో తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎంపిపి బొంతల మునెప్ప, సర్పంచులు, పాండురంగన్న, హనుమంతు, రామాంజినేయులు, చిన్న ఈరమ్మ, మాధమ్మ, బెల్లం శ్రీనివాసులు, ఉప సర్పంచి ఎస్ఎం ఇబ్రహీం, తదితరులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

సి బెళగల్‌లో

తుగ్గలి: తుగ్గలి జడ్‌పిహెచ్ స్కూలులో మెగా పేరెంట్స్ డే విజయవంతమైంది. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాలివాహన చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్‌పిటిసి వరలక్ష్మి పాల్గొన్నారు. తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ విశ్వమోహన్, ఎంఇఒ రామా వెంకటేశ్వర్లు గౌడ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, తుగ్గలి ఎస్ఐ కష్ణమూర్తి పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, అధికారులను అలరించాయి. ఆయా పాఠశాల సిబ్బంది చైర్మన్, ఉప చైర్మన్లు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వచ్చి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

మద్దికేర : మద్దికేర కెజిబివి పిన్సిపల్ జ్యోతి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రిన్సిపల్ హజరత్‌బాబు, ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సవిత, మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి అనిత యాదవ్, సర్పంచి బండారు సుహాసిని, జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గూడూరు ధనుంజయుడు ఎంపిడిఒ కొండయ్య, తహశీల్దార్ ఉషేన్ సాహెబ్, ఎంఇఒ రంగస్వామి వివిధ కమిటీ చైర్మన్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.


మద్దికేరలో

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం

న్యాయమూర్తి ఎస్.జ్యోతి

ప్రజాశక్తి-పత్తికొండ

మధ్యవర్తిత్వంతో ఇరు పక్షాల వర్గీయులు కేసులను పరిష్కరించుకునేందుకు కోర్టులు మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేశాయని డోన్ అడిషనల్ సివిల్ జడ్జి ఎస్.జ్యోతి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆదేశాల మేరకు శనివారం పత్తికొండ బార్ అసోసియేషన్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి ఎస్.జ్యోతి మాట్లాడుతూ కర్నూలు లో జిల్లా కోర్టు ఆవరణంలో మీడియేషన్ సెంటర్ ఉందన్నారు. భరణం కేసులు, ప్రామిసరి నోటు అప్పు కేసులు , ఆస్తి తగాదాలు ఉన్న కేసులు ఈ సెంటర్ లో సంప్రదిస్తే ఇరు వర్గాలతో మాట్లాడి వారికి ఆమోదయోగ్యమైన రీతిలో పరిస్కరిస్తారన్నారు. రానున్న రోజుల్లో ప్రతి కోర్టు లోనూ మీడియేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తారన్నారు. ఎంపిక చేసిన న్యాయవాదులకు మీడియేషన్ పై శిక్షణ ఇస్తారన్నారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకునేలా చైతన్యం చేయాలని న్యాయవాదులకు సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, హులెన్న, నాగేష్, నాగభూషణరెడ్డి, మల్లికార్జున, కృష్ణయ్య, నరసింహయ్య, బా , లోక్ అదాలత్ సిబ్బంది రాఘవేంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎస్.జ్యోతి

కోట్ల సర్కిల్‌ను సిపిఎం తోరణాలతో అలంకరిస్తున్న కార్యకర్తలు

సిపిఎం నగర మహాసభలకు పాతబస్తీ ముస్తాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 8, 9 కర్నూలు నగరంలో సిపిఎం నగర మహాసభల నిర్వహిస్తున్న సందర్భంగా కర్నూలు నగరాన్ని ఎర్రతోరణాలతో అలంకరించారు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్ ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ఎర్ర తోరణాలతో అలంకరించారు. పూలబజార్ వన్‌టౌన్ జమ్మి చెట్టు ప్రాంతాలలో తోరణాలతో అలంకరించి ఈనెల 8,9 తారీకులలో నగర మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్ తెలిపారు. పాలక ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారం పెంచడమే కాకుండా ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ డిసెంబర్ 8, 9 తేదీలలో చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందించి పోరాటాలకు సిద్ధపడాలని సిపిఎం శ్రేణులకు దేశాన్ని నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 8న సాయంత్రం ఐదు గంటలకు జమ్మిచెట్టు దగ్గర నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని మా పోరాటాలకు మద్దతు తెలపాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

ఉద్యానవన స్థలాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో ఉద్యానవన స్థలాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం 19వ వార్డులో పలు కాలనీల్లో కమిషనర్ పర్యటించారు. ధనలక్ష్మి నగర్, రాంప్రియనగర్, ప్రశాంతి నగర్ కాలనీల పార్కుల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని, గ్రావెల్, వాకింగ్‌ట్రాక్ పనుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పలు కాలనీల్లో పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని కమిషనర్ సూచించారు. అనంతరం కమిషనర్ ఆనంద్ థియోటర్ సమీపంలో దాదాపు పూర్తి కావొచ్చిన డ్రైనేజీ కాలువల పనులను పరిశీలించారు. ఎస్ఎపి క్యాంపులో బైపాస్ రహదారి ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిఇఇలు క్రిష్ణలత, గిరిరాజు, ఎఇలు భార్గవి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అంజాద్ బాష, శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్'కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతిభ ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయుల గుర్తించి సాన పెట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సుకు సబ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు (సోషల్ మీడియా) దూరం ఉండి చదువుపై ఏకాగ్రత పెట్టాలని తెలిపారు. మున్సిపల్ హైస్కూల్లో జరిగిన పేరెంట్స్ మీటింగుకు ఎమ్మెల్యే పార్థసారధి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలను మరింత బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు. మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో పేరెంట్స్ మీటింగ్‌కు జనసేన ఇన్‌ఛార్జ్ మల్లప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ హాజరై మాట్లాడారు. డిప్యూటీ డిఇఒ వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, విద్యా కమిటీ చైర్మన్ ప్రకాష్ ఉన్నారు. **చిప్పగిరి** చిప్పగిరి జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే విరుపాక్షి, ఎస్ఐ సతీష్ కుమార్, ఎంపిడిఒ అల్లా బకష్, తహశీల్దార్ జఙాజ్ అహ్మద్, ఇఒఆర్‌డి బాలన్న, ఎంఇఒలు సావిత్రమ్మ, శ్రీనివాస్ రెడ్డి, కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య, ఎంపిటిసి రజని ముఖ్యఅతిథులుగా హాజరయి మాట్లాడారు. విద్యార్థులందరూ చదువులో రాణించాలంటే విద్యా బోధన చేసే గురువు, విద్యార్థులకు అన్ని రకాల ఆర్థిక సహకారం, మంచి అలవాట్లను అలవర్చుకోవడానికి తల్లిదండ్రులు కూడా కీలకంగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశాన్ని ఒక పండగ వాతావరణంలో జరిపారు. నృత్యాలు చేస్తూ, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు బాలికల తల్లిదండ్రులను, అధికారులను ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఎమ్మెల్యే విరుపాక్షికి కెజిబివి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. నేమకల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు పాడిన పాటలకు, నృత్యాలకు చప్పట్లు కొట్టారు. మండలంలోని అనేక పాఠశాలలో ఆత్మీయ సమావేశాలు ఒక పండగ వాతావరణంలో నిర్వహించుకున్నట్లు విద్యాధికారులు తెలిపారు. **హోళగుంద** మండలంలో 26 ప్రాథమిక పాఠశాలల్లో, 5 ప్రాథమికోన్నత పాఠశాలల్లో, 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, కెజిబివి పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం వైభవంగా

ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గజ్జహల్లి పాఠశాలలో ఎంఇఒ తమ్మ సత్యనారాయణ, మార్గమడికి గ్రామ పాఠశాలలో కడివెళ్ల జగన్నాథం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఆటల పోటీలు, టగ్ ఆఫ్ వార్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. **నందవరం** కెజిబివి పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ డే సమావేశం ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో కొనసాగింది. విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యాకమిటీ చైర్మన్ భీమన్న, ఎస్ఐ శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీనివాసులు, వైద్యాధికారిణి రేవతి, సిడిపిఒ సాయిబాయి, సుచరిత ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎస్ఐ మాట్లాడుతూ... ఆడపిల్లలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఆకతాయిలు, అల్లరి మూకలు ఇబ్బంది కలిగిస్తే తమ దృష్టికి తెలపాలని కోరారు. సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు నాగవేణి మాట్లాడుతూ... విద్యార్థినులకు విద్యనందించడంలోను, వారి ఆరోగ్య భద్రతను చూసుకోవడంలోను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని తెలిపారు. పిల్ల తరఫున పాఠశాలలో ఉన్న నీటి సమస్య విద్యా కమిటీ చైర్మన్ పరిష్కరించారని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రిన్సిపల్ శైలజ అందించారు. విద్యార్థినులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **ఆదోని (రూరల్)** మండలంలోని ఆరెకల్ గ్రామంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సంతెకుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎస్పీ సోమన్న, ఎంపిపి దానమ్మ హాజరయ్యారు. పెద్దతుంబళం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, పెద్దహరివాణం కన్నడ పాఠశాలలో కురువ, కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, దొడ్డనగేరి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఇఒ రాజేంద్రప్రసాద్, పెద్దతుంబళం ఎస్ఐ మహేష్ కుమార్, మదిరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇస్వీ ఎస్ఐ నాగేంద్ర, ఆరెకల్ గురుకుల పాఠశాలకు తాలూకా ఎస్ఐ రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, సరళమ్మ, వెంకటేశ్వర్లు, మాణిక్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఐ రామాంజులు, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ క్రీడల్లో ప్రదర్శించిన ప్రతిభకు ముగ్గురు విద్యార్థులను మెమోంటోలు అందించి అభినందించారు. భోజన సదుపాయం కల్పించారు. విద్యా కమిటీ చైర్మన్

నరసింహులు, ఎంపిటిసిలు మేకల వెంకటేశులు, శివ, ప్రధానోపాధ్యాయులు అంపయ్య, ఉపాధ్యాయులు గోట్ల చంద్రశేఖర్, విటోబరావు, రామన్న, గోపాల్, భూషణ్, రాజశేఖర్, హరి, అన్వర్, ఉమామహేశ్వరి, వీణ కుమారి, ప్రసన్న కుమారి, సుల్తాన్ పాల్గొన్నారు. **ఆస్పరి** జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ శివ శంకర్ నాయక్, జడ్‌పిటిసి దొరబాబు, సర్పంచి రాధమ్మ, కెడిసిసి మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంఇఒ తిరుమల రావు, టిడిపి నాయకులు యుగంధర్, సతీష్ పాల్గొన్నారు. **హాలహర్వి** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమావేశాలు జరిగాయి. కెజిబివి పాఠశాలలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ వరలక్ష్మి, తహశీల్దార్ నజమాబాను, ఎంఇఒ ఈరన్న హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. కానిస్టేబుల్ వీరారెడ్డి డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. **ఎమ్మిగనూరు** మండలంలోని మాచుమాన్ దొడ్డి మండల ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించారు. మాచుమాన్ దొడ్డి ఎస్ఎంసి చైర్మన్ మల్లికార్జున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతిరాజు, గ్రామ పెద్దలు కుమ్మరి వెంకటేశ్వర్లు, రాజు, శ్రీనివాసులు, ఉరుకుంద పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి శ్రీవిద్య, తహశీల్దార్ శ్రీనాథ్, ఎంపిడిఒ జయరాముడు, సర్పంచి రామాంజనేయులు, ఛైర్మన్ స్వామిరాజు, పూర్వ విద్యార్థులు రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున, విజయ్ కుమార్, ఆంజనేయులు, గ్రామ పెద్దలు ముక్కరన్న, అర్లప్ప పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎంఇఒ రామమూర్తి హాజరయి మాట్లాడారు. **ఆలూరు** మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ ఆర్.రాఘవ రావు, వైస్ ప్రిన్సిపల్ వీరేష్, ఎస్ఎంసి ఛైర్మన్ విశ్వేశ్వరయ్య, వైస్ ఛైర్మన్ లక్ష్మిలు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ... జిల్లాలోనే ఆలూరు మోడల్ స్కూల్ పదో తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనంతరం 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొదటి, రెండో బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **ఎమ్మిగనూరు** ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు పలు సాంస్కృతిక నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాక్ డ్రిల్ చేపట్టారు. ఉపాధ్యాయులను ఎమ్మెల్యే బీవీ సన్మానించారు. ఎంఇఒలు ఆంజనేయులు, మధుసూదన్ రాజు, ఉపాధ్యాయులు రాజా రామ్మోహన్ రావు పాల్గొన్నారు.అలాగే మండలంలోని బనవాసి ఫారం ఎపి గురుకుల పాఠశాలలో సమావేశం నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆహ్వానం మేరకు వచ్చామని తెలిపారు. డీఎస్పీ బి.ఉపేంద్ర బాబు, స్కూల్ కమిటీ ఛైర్మన్ మున్నా పాల్గొన్నారు. **కౌతాళం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్, వడ్డే రామన్న, మాజీ ఎంపిటిసి చౌదరి బసవరాజ్, కురువ వీరేష్, జనసేన రామాంజి, టిడిపి నాయకులు సిద్ధు, రహిమాన్, రాజబాబు హాజరయ్యారు. హాల్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, హనుమంతు, లక్కీ గోవిందు, వల్లూరు గ్రామంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, బాపురం గ్రామంలో టిడిపి నాయకులు శివ మోహన్ రెడ్డి, కామవరంలో విద్యా కమిటీ ఛైర్మన్ నాగేంద్ర, ఎరిగేరిలో ఛైర్మన్ శ్రీరాములు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తహశీల్దార్ మల్లికార్జున స్వామి, ఎంపిడిఒ సుబ్బరాజు, ఎంఇఒ శోభారాణి పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

చిప్పగిరిలో బాలికలను అభినందిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి, అధికారులు

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ఎమ్మిగనూరులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీవీ

హోళగుందలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

కౌతాళంలో...

ఆస్పరిలో...

నిర్వహించారు. హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే బి.విరుపాక్షి, టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కురువ బుజ్జమ్మ గారి బావ శేషప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొత్తపేట గ్రామంలో తహశీల్దార్ కె.సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కెజిబివి పాఠశాలలో ఎంపిడిఒ విజయ లలిత, సర్పంచి తనయుడు పంపాపతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాజీవ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపిటిసి షేకమ్మ, ఉర్దూ హోళగుంద పాఠశాలలో

నందవరంలో...

ఆదోని(రూరల్)లో...

ఆలూరులో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్న విద్యార్థినులు

గోనెగండ్ల : ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరస్పర సమన్వయంతో విద్యార్థులను ప్రగతి పథంలో పయనింపజేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. గోనెగండ్లలోని ఎపి మోడల్ పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి నివేదికలను వారి తల్లిదండ్రులకు వివరించారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ, ప్రిన్సిపల్ షాహినా పర్వీన్, వైస్ ప్రిన్సిపల్ నల్లమల పద్మావతి, పాఠశాల కమిటీ ఛైర్మన్ షేక్ గౌస్, తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. చివరగా తండ్రులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఒ మణిమంజరి, పాఠశాల వైస్ ఛైర్మన్ దోమ విమల, కమిటీ సభ్యులు గానిగ బాష, టిడిపి నాయకులు హను మంతు, కృష్ణమ నాయుడు, మాజీ సర్పంచి రహమతుల్లా, బేతాళ బడేసా, ఎన్‌వి.రామాంజనేయులు, నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, తిమ్మారెడ్డి, రంగస్వామి నాయుడు, షేక్షావలీ, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, గాజులదిన్నె ప్రభాకర్, చేపల చంద్ర పాల్గొన్నారు. గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సిఐ గంగాధర్, సర్పంచి హైమావతి, స్కూల్ ఛైర్మన్ రాంపురం రంజాన్ పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

తోవిలో వాగ్వాదం : మండలంలోని తోవి గ్రామంలో వాగ్వాదం చోటుచేసుకుంది. పార్టీలకతీతంగా నిర్వహించాల్సిన సమావేశంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలిసింది.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఉల్లిగయ్య

యువత క్రీడల్లో రాణించాలి

- టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య

ప్రజాశక్తి - కౌతాళం

యువత క్రీడల్లో రాణించి స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని టిడిపి సీనియర్ నాయకులు చూడి ఉల్లిగయ్య తెలిపారు. శనివారం హాల్వి గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత క్రమశిక్షణతో ఆటను ఆడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా అందరూ కలిసి మెలిసి సంతోషంగా క్రీడను ఆస్వాదించాలని కోరారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అలవర్చుకొని శరీర ఆకృతిని, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. కూటమి నాయకులు చిన్న సిద్ధయ్య, కురువ నాగేష్, సోమనాథ్, హనుమంతు, మైబు, వెంకటేష్, లక్కే గోవిందు, స్వామి, చిన్న పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - కౌతాళం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప బహుమతులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు దోహదపడతాయన్నారు. మొదటి స్థానంలో నిలిచిన బల్లేకల్ భజరంగీ జట్టుకు రూ.20 వేలు చెన్న బసప్ప అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన అలసందిగుత్తి జట్టుకు రూ.10 వేలు కౌతాళం సర్పంచి పాల్ దినకర్ అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన కోసిగి మారుతి జట్టుకు రూ.7 వేలు టిడిపి ఎరిగేరి గ్రామ నాయకులు బసవరాజు అందజేశారు. నాలుగో స్థానంలో నిలిచిన ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టుకు రూ.5 వేలు జనసేన మండల నాయకులు బదినేహాల్ చిన్న అందజేశారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రామలింగ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, కౌతాళం మాజీ సర్పంచి అవతారం, టిడిపి నాయకులు సిద్ధు, దళిత సమైక్య నాయకులు తిమోతి, ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీరాములు పాల్గొన్నారు.

కొంకా వారి ఇంట పెళ్లి సందడి

ప్రజాశక్తి - ఆదోని

మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు ఇంట పెళ్లి సందడి నెలకొంది. శనివారం పట్టణ శివారులోని వాసవి కల్యాణ మండపంలో వివాహం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సోదరుడు దిలీప్ కుమార్తె వివాహానికి రాజకీయ నాయకులు, ఉద్యోగులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని కుబేర్‌నాథ్, కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ రమేష్ యాదవ్ సందడి చేశారు. అతిథులకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి స్వాగతం పలికారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే

ఫ్యాక్షన్ జోలికి వెళ్లొద్దు...

- కలిసికట్టుగా మెలగాలి

- ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ

ప్రజాశక్తి- దేవనకొండ

ఫ్యాక్షన్‌తో గ్రామస్తులు ఎంతో నష్టపోయారని, ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా కలిసికట్టుగా మెలగాలని, పిల్లలందరికీ ఉన్నత చదువులు చదివించాలని ఈగల్ ఐజి ఆకె రవి కృష్ణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కప్పట్రాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. కప్పట్రాళ్ల గ్రామం అన్ని రంగాల్లోనూ మొదటి స్థానంలో ఉండేలా గ్రామస్తులు ఐక్యమత్యంతో నడిపించాలన్నారు. పాఠశాలల్లో చదివే పిల్లలను వలస తీసుకెళ్లకుండా పాఠశాలలో ఉండేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు వలసలు వెళ్లకుండా గ్రామంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. 2015లో గ్రామాన్ని దత్తత తీసుకొని అందరి సహకారంతో అభివృద్ధి చేశానని, గ్రామంలో సమస్యల పరిష్కారానికి అన్ని వేళల కృషి చేస్తానని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ... బాలికల చదువుకు ప్రాముఖ్యతను కల్పించి పిల్లలందరినీ చదివించాలని తెలిపారు. పాఠశాలలోని గ్రంథాలయంలో లభించే దేశ నాయకులు, మహోన్నత వ్యక్తుల పుస్తకాలను చదివితే మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రారంభంలో ఐజికి గ్రామస్తులు స్వాగతం పలికేటప్పుడు ఎంతో సంతోషం కలిగిందని, తన సర్వీసులో ఏదో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కల్యాణ మండపంలో కొత్తగా పెళ్లి చేసుకున్న మూడు జంటలకు వడి బియ్యం నిర్వహించారు. ముద్దేనికుంటకు నీటిని విడుదల చేసేలా భూమి పూజ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నాగేష్, డీఎస్పీ వెంకటరామయ్య, సిఐ వంశీనాథ్, ఆవోపా అధ్యక్షులు నాగేశ్వరరావు, తానా కార్యదర్శి పొట్లూరి రవి, దేవి యాడ్స్ మేనేజర్ విజయభాస్కర్, కోరమండల్ ప్రతినిధి రవికుమార్, ఎఒ అక్బర్ బాషా, వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, సర్పంచి చెన్నమనాయుడు, ఎంపిటిసి రూపమ్మ, నాయకులు దివాకర్ నాయుడు, మల్లికార్జున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆకె రవి కృష్ణ

'మున్సిపల్' సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ వర్కర్స్ సమస్యలను జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి పరిష్కారానికి చొరవ చూపుతామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు పీరా, కరెప్ప మాట్లాడారు. దశాబ్ద కాలంగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని, స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు చెల్లించుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, చనిపోయిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ సమస్యలపై స్థానికంగా అందరితో చర్చించి, వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వినతి పత్రం అందజేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

తూతూమంత్రంగా సమావేశం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం మండలంలోని పెద్దహరివాణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుస్సుమంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కన్నడ, ఇంగ్లీష్, తెలుగు మీడియాల్లో కలిపి 6 నుంచి 10వ తరగతి వరకు సుమారు 1000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి 60 మంది తల్లిదండ్రులు హాజరు కాలేదు. కురుబ, కురుమ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, సర్పంచి రామన్న, స్కూల్ కమిటీ ఛైర్మన్ రమేష్, వాటర్ షెడ్ ఛైర్మన్ గర్జప్ప, గ్రామ పెద్దలు ఆదినారాయణ, హనుమంత ప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా హాజరై సమావేశాన్ని తూతూమంత్రంగా నిర్వహించారు.

వైస్ ఛైర్మన్‌ను పిలవరా..?

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి స్కూల్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన మహిళను పిలవరా అని కొందరు గ్రామ యువకులు ప్రధానోపాధ్యాయులు ఇందిరాను నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ నాయకులను కూడా పిలవలేదని జనసేన పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీస్ రూమ్‌లో కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. అక్కడే ఉన్న సిఆర్‌పి హుస్సేన్ జోక్యం చేసుకొని అక్కడున్న నాయకుల పేర్లను, సెల్ నెంబర్లను తీసుకున్నారు.

ప్రధానోపాధ్యాయులును నిలదీస్తున్న గ్రామ యువకులు

పరిశుభ్ర మంత్రాలయానికి సహకరించాలి

- పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు

- అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ వ్యవస్థకు భూమిపూజ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు భక్తులు, గ్రామస్తులు సహకరించాలని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు కోరారు. శనివారం టాటా గ్రూపు కంపెనీలో ఒకటైన టిసిఎస్ కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు మాట్లాడారు. తుంగభద్ర నది డ్రైయినేజీ నీటితో కలుషితం కాకుండా చూడడంతో పాటు ప్రధాన రహదారిలో డ్రైయినేజీ నీరు చేరి భక్తులకు, గ్రామస్తులకు కలుగుతున్న ఇబ్బందులను గమనించి రాఘవేంద్రస్వామి భక్తులైన చంద్ర శేఖర్ తమ అభ్యర్థనతో ముందుకొచ్చి దాతృత్వం చాటుకున్నారని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద టాటా కంపెనీ నుంచి రూ.13 కోట్లకు పైగా వెచ్చించి నిర్మించి ఇచ్చేందుకు ఆమోదం తెలిపారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణులు రంగనాథ్ ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. ఆయన సారథ్యంలో జరుగుతున్న పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు శ్రీమఠం ఇఇ సురేష్ కోనాపూర్, ఇతర ఇంజినీరింగ్ సిబ్బంది త్వరగా పూర్తి చేసేవిధంగా రంగనాథ్‌కు సహకరించాలని కోరారు. గ్రామస్తులు, భక్తులు ఇష్టానుసారంగా వ్యర్థాలను, ప్లాస్టిక్ పేపర్లను డ్రైయినేజీలో వేయకుండా నీరు సాఫీగా వెళ్లే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామానికి సుమారు 2 కిలోమీటర్ల దూరం వరకు ఈ పైపు లైన్ తీసుకెళ్లి అక్కడ ఆ నీటిని శుద్ధి చేసే ప్రక్రియ చేపట్టామని పేర్కొన్నారు. ఇలాంటి పథకం చేపట్టిన చంద్రశేఖర్, రంగనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ద్వారపాలక అనంతస్వామి మురళీ, శ్రీనిధి సూపర్‌వైజర్ అయ్యస్వామి పాల్గొన్నారు.



పైపులైన్ స్కెచ్‌ను పరిశీలిస్తున్న పీఠాధిపతులు

NAME CHANGE

I, Bandhu Mohammed Noor (Old Name) R/o.H.No:26/90-B, Kowdalpet Adoni, Kurnool dist, AP., I have changed my name as Bandhubhai Mohammed Noor (New Name) S/o. Bandhubhai Mahaboob Sab

మహారాజశ్రీ కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో : కోవెలకుంట్ల

O.S. No. 54/2023

సానాల వెంకటరెడ్డి, వయసు 69 సం॥లు
తండ్రి సుబ్బారెడ్డి, హిందు, వ్యవసాయం వలన జీవనం,
R/o. H.No. 30/294-27, నూన్నెపల్లె, నంద్యాల టౌన్,
నంద్యాల జిల్లా. .... వాది

-V/s-

రుపణగూడి నాగర్జున రెడ్డి, వయసు 35 సం॥లు
S/o. ఆర్. సుబ్బారెడ్డి, హిందు, వ్యవసాయం వలన జీవనం, R/o. మంత్రాలయం గ్రామం, మంత్రాలయం మండలం, కర్నూలు జిల్లా. ... ప్రతివాది

ప్రతివాది దావా సమన్లు

వాది తరుపున ప్రతివాదికి తేది : 24-12-2024వ తేదీన భూమి తగాదా నిమిత్తం ఎన్నిసార్లు దావ సమన్లు తీసుకోలేనికారణంగ. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ప్రతివాదికి వాయిదా వేసి ఉన్నారు. కావున నీకు ఆక్షేపణలు ఉన్న ఎడల వకీలు ద్వార కాని, నీవు పరోక్షముగ గాని తేది : 24-12-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరుకావలెను. అలా కాని యెడల కోర్టు వారు ఎక్స్ పార్టీగా తీర్మానించుదురని యిందు మూలంగ తెలియజేయడం అయినది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 24-12-2024

సి.ఎస్. శేషు, B.A.L.B.L.,
అడ్వకేట్, కోవెలకుంట్ల టౌన్,
నంద్యాల జిల్లా.
సెల్ : 9441690865

మహారాజశ్రీ కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో : కోవెలకుంట్ల

I.A. No. 204/2023 in O.S. No. 54/2023

సానాల వెంకటరెడ్డి, వయసు 69 సం॥లు
తండ్రి సుబ్బారెడ్డి, హిందు, వ్యవసాయం వలన జీవనం,
R/o. H.No. 30/294-27, నూన్నెపల్లె, నంద్యాల టౌన్,
నంద్యాల జిల్లా. .... పిటిషనర్/వాది

-V/s-

రుపణగూడి నాగర్జున రెడ్డి, వయసు 35 సం॥లు
S/o. ఆర్. సుబ్బారెడ్డి, హిందు, వ్యవసాయం వలన జీవనం, R/o. మంత్రాలయం గ్రామం, మంత్రాలయం మండలం, కర్నూలు జిల్లా. ... రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్‌కు నోటీసు

పిటీషనర్/వాది తరపున ప్రతివాది/రెస్పాండెంట్ కు తేది 24-12-2024వ తేదీన భూమి తగాదా నిమిత్తం ఎన్నిసార్లు నోటీసులు, దావ సమన్లు తీసుకోలేనికారణంగ, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంట్/ప్రతివాదికి వాయిదా వేసి వున్నారు. కావున నీకు ఆక్షేపణలు ఉన్న ఎడల వకీలు ద్వారా కాని నీవు పరోక్షంగ గాని తేది : 24-12-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరుకావలెను. అలా కాని యెడల కోర్టు వారు ఎక్స్ పార్టీగా తీర్మానించదురని యిందు మూలంగ తెలియజేయడం అయినది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 17-12-2024

సి.ఎస్. శేషు, B.A.L.B.L.,
అడ్వకేట్, కోవెలకుంట్ల టౌన్,
నంద్యాల జిల్లా.
సెల్ : 9441690865

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE : DHONE.

E.P. No. 316/2023 O.S. No. 11/2022

కె. జ్ఞానదేవ రెడ్డి,
S/o. కె. భగవంత రెడ్డి,
R/o. లక్ష్మినగరం గ్రామం,
వెల్దుర్తి మండలం,
కర్నూలు జిల్లా. .... డి.హెచ్.ఆర్.

-V/s-

నీలకంఠి శ్రీనివాసరెడ్డి,
S/o. యన్. రామిరెడ్డి,
R/o. H.No. 5-38B,
బింగిదొడ్డి గ్రామం,
కర్నూలు జిల్లా. ... జె.డి.ఆర్.

వేలము ప్రకటన

పై దావా అమలు నందు క్రింది షెడ్యూలు దాఖాల ఆస్తిని వేలం వేయుటకు కోర్టు వారు 10-01-2025 తేదీన నిర్ణయించడం అయినది. కావులు సవాలు దారులు వేలము నందు పాల్గొనుటకు ఆసక్తి గలవారు పై కోర్టు నందు ఉదయం 10-00 గంటలకు నుండి సాయంత్రం 5-00 గం॥లోపు జరుగు వేలము నందు పాల్గొనగలరు. ఈ క్రింది షెడ్యూలు దాఖలు ఆస్తి గురించి ఏమైన వివరము కొరకు పై కోర్టు నందు కాని డి.హెచ్.ఆర్. వకీలు ద్వారా తెలుసుకొనగలరు.

షెడ్యూలు

క్రింది ఈ ఇల్లు బింగిదొడ్డి గ్రామం, సుదెపల్లిమజర, వెల్దుర్తి మండలం, డోన్ సబ్-రిజిస్ట్రార్, కర్నూలు రిజిస్ట్రేషన్‌లో చేరిన ఇంటి వివరం
Sy. No. 799, H.No. 4-74,
సుమారు 98 చ. గజాలు.

బౌండరీస్ :
తూర్పు : గొల్ల మల్లికార్జున ఇల్లు,
పడమర : యన్. భాస్కర్ రెడ్డి ఇల్లు
ఉత్తరం : రోడ్డు
దక్షిణం : డిఫెండంట్ మరియు లక్ష్మిరెడ్డి స్థలాలు.
డి.హెచ్.ఆర్. విలువ : రూ. 2,50,000/-
అమ్మిన విలువ : 4,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వేలం తేది : 10-01-2025

M.GOPAL REDDY, B.Com., B.L.,
Advocate,
Dhone, Nandyal Dist.
Cell : 9440557898